keratam.in
www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం, 11 నవంబర్ 2022
పేజీలు : 08

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధి చిన బండిరేవు గ్రామంలో. జి సి సి భద్రాచలం వారి ఆధ్వర్యంలో రైతుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన దాన్యంకొనుగోలు కేంద్రంను గురువారం జెడ్పిటిసి తెల్లం సీతమ్మ ప్రారంభించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతు బాంధవుడిగా రైతుల మేలుకోరి రైతుబందు పెట్టుబడి సాయం చేస్తూ రైతు పండించిన పంటలను గిట్టుబాటు దర కల్పిస్తు ప్రభుత్వమే రైతు పండించిన పంటలను. కొనుగోలు చేసేవిధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు గతంలో రైతులు పండించిన పంటలకు అమ్ముకోవాలంటే దళారులను ఆశ్రయించే పరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు ప్రభూత్వమే నేరుగా కోనుగోలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి సి సి.అధికారి శంకర్ బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్నరాజు మునింద్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ గాయత్రి రవి ఆఫీసులో
# ఈడీ, ఐటీ సోదాలు!

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీఆర్ఎస్ నేతలకు ఈడీ, ఐటీ అధికారులు షాకిస్తున్నారు. నిన్న కరీంనగర్‌లోని మంత్రి గంగుల కమలాకర్ ఇంటిపై అధికారులు దాడి చేశారు. ఇంటికి వేసి ఉన్న తాళాలను సైతం పగులగొట్టి లోపలకు ప్రవేశించారు. ఈ విషయం గురించి తెలిసిన వెంటనే దుబాయ్ నుంచి ఆయన హుటాహుటిన కరీంనగర్ కు చేరుకున్నారు. మరోవైపు, గురువారం మంత్రి గంగుల కమలాకర్ దగ్గరి బంధువు టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి ఆఫీసులో అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ఉన్న కార్యాలయంలో ఈడీ, ఐటీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. గ్రానైట్ వ్యాపారంలో లావాదేవాలకు సంబంధించి అందిన



ఫిర్యాదుల మేరకు ఈడీ, ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఫెమా నిబంధనలను ఉల్లంఘించారనే కోణంలో దాడులు జరుగుతున్నాయి. మరోవైపు, ఈ దాడుల్లో కీలక డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణాలో అధికార టీఆర్ యస్ పార్టీకి చెందినవారిని లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఇవి కక్ష్య పూరితమైన దాడులుగా విమర్శలు వెల్లు ఎత్తుతున్నాయి. మునుగోడు ఉపఎన్నికలో బీజేపీ ని ఓడించేందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మంత్రి గంగుల కమలాకర్ పనిచేశారని వారి ఆర్థిక మూలాల మీద దెబ్బగొట్టటమే లక్ష్యంగా కేంద్ర నిఘాసంస్థలు పనిచేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అందుకే వారి సంస్థలమీద దాడులు చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## సాయి మందిరంలో
## రెండున్నర వేల మందికి అన్నదానం



**భద్రాచలం,కెరటం న్యూస్**

జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయి నాధుని మందిరంలో కార్తీకమాసం గురువారం పురస్కరించుకుని ఉదయం బాబాకు పాలతో అభిషేకం అనంతరం స్వర్ణ ఆభరణాలు అలం కరణ చేశారు. మధ్యాహ్నం కీర్తిశేషులు అబ్బినేని రామచంద్రారావు అనసూయ మరియు పొట్లూరి శ్రీ వెంకటేశ్వర ప్రసాద్ జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులచే ప్రతి సంవత్సరం కార్తీక మాసం మూడవ గురువారం అన్నదానం జరపటం ఆనవాయితీగా వస్తున్నది. అన్నదానంలో 2500 మంది భక్తులు, అయ్యప్ప స్వాములు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదానం దాత సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుడు పి.ఎ. సి. ఎస్ చైర్మన్ అబ్బినేని శ్రీనివాసరావు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, మరియు అబ్బినేని వారి కుటుంబం పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్‌తో ఉమ్మడి జిల్లా
# సస్యశ్యామలం చేస్తాం-తుమ్మల



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

గోదావరి నదికి దుమ్ముగూడెం వద్ద సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలాల పర్యటనలో భాగంగా గురువారం ఆయన సున్నం బట్టి గ్రామంలో పర్యటించి సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు డి ఈ రాంబాబు సీతమ్మ సాగరు ప్రాజెక్టు డిజైన్ మ్యాప్ ని చూపుతూ ప్రాజెక్టు నిర్మించి నిల్వ చేసే నీటి సామర్థ్యాలను ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కలిగే ప్రయోజనాలను తదితర విషయాలను ఆయనకు వివరించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడిన ఆయన రోళ్లపాడు ప్రాంతం పూర్తిగా అటవీ ప్రాంతం కావడంతో ఈ ప్రాజెక్టును నిర్మించడానికి వీలు కానందన ముఖ్యమంత్రి పునరాలోచించి తాను ఆనాడు మంత్రిగా ఉండి ఈ ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రికి సూచించిన వెంటనే దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై బ్యాలెన్సడు రిజర్వాయర్ నిర్మించాదానికి ముఖ్యమంత్రి రూపకల్పన చేసి సీతారాములు నడయాడిన నేల రామాయణ చరిత్రకి చారిత్రక సంఘటనకు నేపథ్యంగా ఈ ప్రాంతం అయినందున ఈ ప్రాజెక్టుకి సీతమ్మ సాగర్ ప్రాజెక్టుగా నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలానే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నట్లు దీంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తికావచ్చిందని కృష్ణా నదిపై దిండి, పాలమూరు, రంగారెడ్డి, ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం నీటి పంపకాలు చేయవలసి ఉన్నదని తెలిపారు కృష్ణా నది జలాల పంపకంపై ప్రాజెక్టులన్నీ అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం వచ్చినప్పుడల్లా తమ వాదన గట్టిగా వినిపిస్తూ పోరాటమే చేస్తున్నారని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చేందుకు ఈ సీజన్లోనే బ్యారేజీ పనులు పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నట్లు వచ్చే డిసెంబర్ నెల నాటికి గోదావరి నదికి ఉపనదులుగా ఉన్న అన్ని నదులకు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ గ్రామాలు పంట పొలాలు ముంపుకు గురికాకుండా కరకట్టలు నిర్మాణం కూడా త్వరతి గతిన పూర్తి చేసేందుకు అధికారులు లక్ష్యంగా తీసుకొని పనిచేస్తున్నట్లు తెలిపారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే 36 టీఎంసీల నీటిని నిల్వ చేయడం జరుగుతుందని తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు వీలు కలుగుతుందని ప్రాజెక్టును త్వరత్ గతిన పూర్తి చేసేందుకు అధికారులు ముఖ్యమంత్రి సూచనలు సలహాలు పాటిస్తూ నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద నల్లబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు దుమ్ముగూడెం గోదావరి నదిపై సున్నం బట్టి వద్ద నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు ఇంకా ప్రారంభించలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేసి త్వరలోనే పనులు ప్రారంభించినట్లు ఈ సందర్భంగా సున్నం బట్టి గ్రామస్తులు తమ సమస్యలను ఆయనకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయనవెంట ఎంపిపి రేసు లక్ష్మీ స్థానిక సర్పంచ్ లు జుంజురి లక్ష్మీ మట్టా వెంకటేశ్వరావు జ్యోతి నాయకులు కొత్తూరి సీతారమారావు సుధాకర్ సాగి శ్రీనివాసరాజు వాగే వెంకటేశ్వరావు జయసింహా తదితరులు పాల్గొన్నారు.



## మధిరలో ఎంపీ నామ

# విస్తృత పర్యటన

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం కూడా ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మధిరలో పర్యటించి, పలు కుటుంబాలను పరామ ర్శించారు. మధిర పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఐజక్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను, వంకాయలపాటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కోనా జగదీష్ కుటుంబాన్ని, వంకాయలపాటి కృష్ణమూర్తి కుటుంబాన్ని, యన్నం సుంకిరెడ్డి, షేక్ కరీం, చెన్నంశెట్టి గోవర్ధన్ తదితర కుటుంబాలతో పాటు దెందుకూరు లో కొడవటి మధుసూధన్ రావు కుటుంబాన్ని ఎంపీ నామ పరామర్శించి, సానుభూతి తెలిపారు. మృతులకు సంతాపం తెలిపారు. మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తన్నీరు రవికుమార్, మధిర మున్సిపల్ చైర్మన్ లతా జైపాల్, పార్టీ ప్రముఖులు పల్లబోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీను బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కూనం నాగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, తన్నీరు హరీష్, పాల్గొన్నారు.







# తెలంగాణపై బీజేపీ కుట్రలు

## టీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు ఫైర్



**మధిర, ముదిగొండ, కెరటం న్యూస్**

కేంద్రంలోని బీజేపీ పార్టీ కులాలు, మతాలు, అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టి, విభజన రాజకీయాలు చేస్తుందని టీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ సభలో ఎంపీ నామ బీజేపీ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ పట్ల ప్రజలు జాగరూకతతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీ నామ అన్నారు. బీజేపీ పార్టీ చేస్తున్న అప్రజా స్వామిక రాజకీయాలు వల్ల ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన రాష్ట్రాలకు ఇబ్బందులు వస్తున్నాయని మండి పడ్డారు. దేశంలో ఏపార్టీ అధికారం లో ఉండకూడదు.. ఆపార్టీ ఒక్కటినే అధికారంలో ఉండాలంటా ఇదెక్కడి న్యాయమని నామ ప్రశ్నించారు. ప్రజల సంపూర్ణ మద్దతు తో గెలిచిన తెలంగాణా ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేసి, భంగ పడ్డారని పేర్కొన్నారు. మన నాయకుడు , సీఎం కేసీఆర్ సమర్థవంతంగా బీజేపీ కుట్రలను ప్రజల మద్దతు తో తిప్పికొట్టార న్నారు. గెలిచే సత్తా లేక ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన ప్రభుత్వాలను దొడ్డి దారిలో బీజేపీ కూల్చడం దారుణమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో అంతా సమైక్యతతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటుంటే చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నామ తెలిపారు. ఎన్నికలొస్తు న్నాయంటే ఆపార్టీ వాళ్ళు వచ్చి ఏదేదో చెబుతారు. ఏవేవో మాట్లాడతారని అన్నారు. ఇటువంటి వారి విషయంలో మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జరగని అభివృద్ధి 8 ఏళ్లలో ఒక్క తెలంగాణాలోనే జరిగింది. ఇది సహించలేకనే ఆటంకాలు సృష్టిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణా రాష్ట్రంలో జరగడం చూసి మిగతా రాష్ట్రాల ఎంపీలు ఆశ్చర్యపోయారని నామ అన్నారు. తెలంగాణా అభివృద్ధి, సంక్షేమం మా రాష్ట్రాల్లో కూడా కావాలని ఆ రాష్ట్రాల ఎంపీలు అడుగుతుండడం బిజెపికి కంటగింపుగా మారిందని ఎంపీ నామ చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నుంచి నామ సమక్షంలో టీఆర్ఎస్ చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు పోట్ల వెంకట ప్రసాద్, ఎంపిపి సామినేని హరిప్రసాద్, పసుపులేటి దుర్గ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, దిశ సభ్యురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయు జిల్లా మహాసభల ప్రచారాన్ని

# వేగవంతం చెయ్యండి




**భద్రాచలం, కెరటం న్యూస్**


సిఐటియు భద్రాచలం పట్ట కమిటీ జనరల్ బాడీ సమావేశం నకరికంటి నాగరాజు అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగినది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ ఈనెల 16 17 జరిగే భద్రాద్రి కొత్తగూడెం సిఐటియు జిల్లా మహాసభలను అన్ని వర్గాల ప్రజలు కార్మికులకు కరపత్రం ద్వారా పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించాలని జనరల్ బాడీలు ద్వారా నిర్వహించాలని ప్రతి కార్మికుడికి ఆహ్వానం అందాలని 16వ తారీకు ఉదయం 10 గంటల నుండి జరిగే భారీ ర్యాలీలో వేలాది మంది కార్మిక వర్గం పాల్గొంటున్నారని జిల్లా నలుమూల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొంటున్నారని కార్మికులు ఉన్న ప్రతి చోటకు సిఐటియు వెళ్లాలని ఇప్పటికే మహాసభలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తూ చేశామని బహిరంగ సభ మహాసభన విజయవంతం చేసి పోరాటాల పురిటిగడ్డ భద్రాద్రి కి మరో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ వై వి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, బి వెంకటరెడ్డి, మాధవి లత, రత్నం, లక్ష్మీకాంత్, డి రామకృష్ణ, చంద్ర లీల, సిఐటియు అన్ని రంగాల ముఖ్య కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాలు కూల్చేస్తోన్న కేంద్రం

## టీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు ద్వజం

**మధిర, బోనకల్, కెరటం న్యూస్**

కేంద్రంలోని పార్టీ కుల, మతాలు, అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టి, విభజన రాజకీయాలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ జాగరూకతతో అప్రమత్తమవ్వాలని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. బోనకల్ మండలం కలకోట లో గురువారం బీటీ రోడ్డుకు ఎంపీ నామ, ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నామకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. పూలు చల్లి, గ్రామం లోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నామ మాట్లాడుతూ కేంద్రంలోని పార్టీ అప్రజా స్వామిక రాజకీయాలు వల్ల ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన రాష్ట్రాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. తెలంగాణా ప్రభుత్వాన్ని కూల్చేందుకు చేసిన కుట్రలను మన నాయకుడు, సీఎం కేసీఆర్ సమర్థ వంతంగా తిప్పి కొట్టారని అన్నారు. కేంద్రం లోని పార్టీ ప్రజా ఓటు తో గెలిచే సత్తాలేక దొడ్డిదారిన ప్రజా ప్రభుత్వాలను దొడ్డి దారిలో కూలుస్తుందని నామ ధ్వజమెత్తారు. అందరం సమైక్యమై కలసి మెలసి ఉంటూ కేసీఆర్ అండతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. జిల్లాలో మధిర నియోజకవర్గం తో సహా రూ.123 కోట్లతో 26 అభివృద్ధి పనులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, నాయకులు బంధం శ్రీనివాసరావు, సుధాకర్, జానకీపురం సర్పంచ్ చిలకా వెంక టేశ్వర్లు, కలకోట, మోటమర్రి, నారాయణ పురం, తదితర గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల్లో

# సంక్షేమ పథకాలు అందాలి



**భద్రాచలం, కెరటం న్యూస్**

ఏజెన్సీ ఏరియాలోని ప్రతి గిరిజన గ్రామంలో తప్పనిసరిగా ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ,ముఖ్యంగా 50% గిరిజనులు ఉన్న దగ్గర అన్ని సౌకర్యాలు అందే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని, సర్వే లోపాలు ఎన్ని ఉన్నా వాటిని పై అధికారులకు తెలియజేసి సమస్య లేకుండా చూడాలని ఐటి డి ఎ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పొట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు తన చాంబర్లో మారుమూల ప్రాంతాల్లోని అంగన్వాడి సెంటర్లలో నెలకొని ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని అలాగే అంగన్వాడి సెంటర్లకు కాంపౌండ్ వాల్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాలని ,ప్రతిదీ గ్రామంలోని ఎంపీ ఓ, పంచాయతీ సెక్రెటరీ ద్వారా తెలుసుకొని పనులు ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా ఆ గ్రామంలో త్రి ఫేస్ కరెంటు సంబంధించిన ప్రతిపాదనలు కేవలం వ్యవసాయానికి సంబంధించిన వని, దాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడి సెంటర్లకు కల్పించాల్సిన సౌకర్యాల కొరకు ఎటువంటి అనవసరమైన దరఖాస్తులు పెట్టకూడదని, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలలో ఎంతమంది గిరిజనులు ఉన్నారు చూసుకొని ప్రతి గ్రామపంచాయతీలో 50 శాతం గిరిజనులు ఉంటే తప్పనిసరిగా వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన గ్రామాలలో 75 గ్రామాలలో అంగన్వాడీ సెంటర్లకు సంబంధించిన అన్ని రకాల వసతులు కల్పించడం కొరకు సర్వే చేయగా 64 సెంటర్లకు కల్పించడం జరిగిందని, ఇంకా 11 సెంటర్లు మిగిలాయని వాటిని కూడా త్వరగా సౌకర్యాలు కల్పించడానికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఏసీఎంవో రమణయ్య, డి ఎం జి సి సి వాణి ,డిప్యూటీ డిఎంహెచ్ఓ రవిబాబు మరియు డిపిఓ రమాకాంత్ ,ఐసిడిఎస్ సిడిపివోలు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు

# ఆటంకాలు లేకుండా చూడాలి

### అధికారులను ఆదేశించిన ఐటీడీఏ పీఓ గౌతం పోట్రు



**భద్రాచలం కెరటం న్యూస్**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకులం కళాశాల మరియు ఏకలవ్య మోడల్ స్కూల్స్ సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే అధికారికంగా పై అధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత ప్రిన్సిపాల్ లకు ఆదేశించారు. గురువారం నాడు ఐటి డి ఎ సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో నడపబడుతున్న గురుకుల కళాశాల మరియు ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆటంకం కలగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్ లపై ఉందని అలాగే పిల్లల కొరకు నిర్మాణం చేపట్టే భవనాల కొరకు ఎవరైనా పంచాయతీ సర్పంచులు కానీ అభ్యంతరం తెలిపితే సంబంధిత ఎమ్మార్వో చెప్పి సమస్య పరిష్కరించుకోవాలని ముఖ్యంగా పాఠశాలల్లో కరెంటు మంచినీటి సమస్య ఉండకూడదని అలాగే పాఠశాలకు తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఈ సంవత్సరం తప్పనిసరిగా 100% ప్రతి పాఠశాలలో రిజల్ట్ రావాలని అన్నారు. అదేవిధంగా ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలలో ఏమైనా ఖాళీలు ఉంటే తప్పనిసరిగా పిల్లలను జాయిన్ చేసుకోవాలని ఇంటర్మీడియట్ లో ఏమైనా ఖాళీలు ఉంటే సంబంధిత ప్రిన్సిపాల్ ను అధ్యాపకులను భర్తీ చేసుకోవాలని ఏదున్నా గాని కౌన్సిలింగ్ ప్రకారం భర్తీ చేయాలని, ప్రతి గురుకులం పాఠశాల కళాశాలలో ఐదుగురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు వచ్చే విధంగా చూడాలని కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ కాలేజీలలో అనుభవజ్ఞులైన లెక్చరర్లను నియమించాలని సంబంధిత ఆర్ సి ఓ గురుకులంకు ఆదేశించారు మార్చి నెలలో పరీక్షలు ప్రారంభమవుతున్నందున ఇప్పటినుండి సంబంధిత ప్రిన్సిపాల్ లు విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఏ కళాశాలలో అయితే రిజల్ట్ సరిగా రాకపోతే సంబంధిత ప్రిన్సిపాల్ లపై శాఖాపరమైన చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సబ్జెక్టుకి సంబంధించిన టీచర్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వారికి చార్జెస్ క్లైమ్ చేస్తూ సంబంధిత ప్రిన్సిపాల్ లకు శోకజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అలాగే వారికి ఇంక్రిమెంట్ నిలిపియడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ చేయించాలని పిల్లల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేసి పిల్లలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఉండాలని పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఆయన అన్నారు పిల్లల యొక్క అందించే ఆహారము ఫుడ్ కమిటీ ద్వారా పరీక్షలు చేసి పిల్లలకు పౌష్టికారమైన ఆహారము అందించాలని ఆయన అన్నారు. అలాగే ఈ నెలలో ప్రారంభమయ్యే సిక్స్త్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లో గురుకులం పాఠశాలల నుండి కల్చరల్ ప్రోగ్రామ్లో పాల్గొనడానికి ఒక రోజు అవకాశం ఇవ్వడం జరుగుతుందని అందుకు సంబంధించిన ప్రిన్సిపాల్ లు కొత్తరకంగా ఏమైనా కల్చరల్ సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత ప్రిన్సిపాల్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్ సి ఓ గురుకులం డేవిడ్ రాజ్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లాట్లు శుభ్రం చేయకుంటే

# ప్లాట్ మునిసిపాలిటీదే

### ఖాళీ ప్లాటు యజమానులకు మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి అల్టిమేటం

**మధిర కెరటం న్యూస్**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్ లో కంప చెట్లు పెరిగిపోయి ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఖాళీ ప్లాట్లలో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి ఆదేశాల మేరకు సిబ్బంది గురువారం ఈ స్థలం మున్సిపాలిటీ వారిది అతిక్రమించిన వారు శిక్షార్హులు అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పట్టణ హరితహారం కార్యక్రమం లో భాగంగా జూన్ 4వ తేదీన మున్సిపాలిటీలోని 18 వ వార్డులో పర్యటించిన కలెక్టర్ అయ్యప్ప నగర్ లో ఖాళీ స్థలాల్లో పెరిగిన కంపచెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కమిషనర్‌కు సూచించారు. ఇటీవల ప్లాట్లలో పెరిగిన కంపచెట్ల వలన విష పురుగులు పాముల సంచారం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు భయభ్రాంతులకు గురవుతున్నారని మున్సిపల్ కమిషనర్ కంపచెట్లు పెరిగిన ఖాళీ ప్లాట్లలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించిన మేరకు పలు ఖాళీ స్థలాలలో హెచ్చరిక బోర్డులను మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేశారు. ప్లాట్ల యజమానులు స్వచ్ఛందంగా ప్లాట్లను శుభ్రం చేయించు కోవాలని లేని పక్షంలో చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. గతంలో టూ టౌన్ ప్రాంతంలో కూడా కంప చెట్లు పెరిగిన ప్లాట్ లలో ఇటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్లాట్ల స్వచ్ఛందంగా శుభ్రం చేయించు కున్నారు. ఖాళీ ప్లాట్ల యజమానులు ఎప్పటికప్పుడు కంపచెట్లు పెరగకుండా చూసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఖాళీ ప్లాట్ యజమానులకు జాగ్రత్తలు సూచించారు.

## కుర్నపల్లి గ్రామంలో

# పోలీసుల మెగా వైద్యశిబిరం



**చర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

చర్ల మండల పరిధిలో గల కుర్నపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారుగా 500 కుటుంబాలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చర్ల పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. కుర్నపల్లి, ఎర్రబోరు, బోదనెల్లి, రామచంద్రపురం, బత్తినపల్లి, కొండవాయి గ్రామాలకు చెందిన 500ల కుటుంబాలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్. జి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గుత్తికోయ గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో భాగంగానే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ఆయన తెలియజేసారు. అర్ధరాత్రి సమయాల్లో గ్రామాల్లోకి వచ్చి మావోయి స్టులు అమాయకపు ఆదివాసి గిరిజనులను చంపడం క్రూరమైన చర్య అని ఆయన అన్నారు.ప్రజల మద్దతు లభించకనే అర్ధరాత్రి వేళల్లో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడు తున్నారని అన్నారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. కుర్నపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను వారు ప్రత్యేకంగా అభినం దించారు. ఇటీవల కుర్నపల్లి గ్రామంలో మావోయిస్టుల చేతిలో క్రూరంగా హత్య చేయబడిన ఉప సర్పంచ్ ఇర్పా రాముడు ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను ఎస్పీ పరామర్శించారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా పోలీస్ శాఖ ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. అంతే కాకుండా ప్రభుత్వం తరపున వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను వీలైనంత త్వరలో అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్, ఐపిఎస్ లు మరియూ చర్ల సిఐ అశోక్, ఎస్సై రాజు వర్మ,గ్రామ సర్పంచ్ సరస్వతి,141 సీఆర్పీఎఫ్ అధికారులు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ రామకృష్ణ, వైద్యులు రాజశేఖర్, సునీల్, జగదీష్, రమాకాంత్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కేసీఆర్‌తోనే

# నా ప్రయాణం

### నీతిమాలిన రాజకీయాలు చేయను...పార్టీ మార్పుపై మాజీ మంత్రి తుమ్మల క్లారిటీ!



**ఖమ్మం, కెరటం న్యూస్**

పార్టీ మార్పుపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు ఉంటాయన్నారు. మాజీ మంత్రి, టీఆర్ఎస్ ముఖ్యనేత తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మారతారనే సందేహాలపై కార్లిటీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ తోనే తన రాజకీయ జీవితం అని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ వల్లే ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉందన్నారు. రాజకీయాల్లో ఒడి దుడుకులు ఉంటాయని, తాను నిజాయితీగా ఉంటా నన్నారు. నీతిమాలిన రాజకీయాలు చేయనని తుమ్మల స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో మార్పు కోసం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు కోసమే సీఎం కేసీఆర్ తో ఉంటున్నానన్నారు

**పార్టీ మార్పుపై ప్రచారం**

తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల టీఆర్ఎస్ పార్టీతో కాస్త దూరం జరిగారు. దీంతో ఆయన పార్టీ మారతారా అనే ప్రచారం జోరుగా సాగాయి. గురువారం తన అభిమానులతో తుమ్మల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీంతో తుమ్మల పార్టీ మార్పు పక్కా అంటూ ప్రచారం స్పీడ్ అందుకుంది. తుమ్మలతో కాంగ్రెస్, బీజేపీ నేతలు సంప్రదింపులు జరిపినట్లు ప్రచారం జరిగింది. ఈ విషయంపై తుమ్మల నాగేశ్వరరావు స్పష్టత ఇచ్చారు. సీఎం కేసీఆర్ తోనే ఉంటున్నానన్నారు. ములుగు జిల్లా వాజేడులో తన అభిమానులతో తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేశారు. గురువారం ఉదయం భద్రాద్రి రామయ్య ఆలయంలో ప్రత్యేక? పూజలు నిర్వహించిన తుమ్మల, 350 కార్లతో ర్యాలీగా వాజేడుకు వెళ్లారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తుమ్మల అనుచరులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మార్పుపై జోరుగా ఊహాగానాలు చక్కర్లు కొట్టిన వేళ ఈ సమావేశం జరిగింది. తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సమ్మేళనంపై టీఆర్ఎస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది.

**సీఎం కేసీఆర్ వెంటే**

ఈ ప్రచారాల మధ్య పార్టీ మార్పుపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టత ఇచ్చారు. సీఎం కేసీఆర్ వెంటే తాను ఉంటానని పేర్కొన్నారు. ములుగు జిల్లా వాజేడులో గురువారం అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో మనం పని చేయాల్సిన అవసరం ఉందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుచరులకు తుమ్మల సూచించారు. రాజకీయాల్లో ఒడిదొడుగులు సహజమే అన్న ఆయన.. రాబోయే రోజులు మనవే అన్నారు. ఎవరు అధైర్య పడొద్దని, ఆందోళన చెందొద్దని తన అభిమానులతో అన్నారు. 40 ఏళ్లు రాజకీయంగా ఎలా ఉన్నానో రాబోయే రోజుల్లో కూడా అలానే ఉంటానన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మనకు మేలు చేసే వ్యక్తులనే మనం ఆదరించాలన్నారు. తాత్కాలిక అవసరాల కోసం నిర్ణయాలు తీసుకుంటే ఇబ్బందులు వస్తాయని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పార్టీ మార్పుపై జరిగిన ప్రచారాలకు తుమ్మల బ్రేక్ వేశారు. తాను టీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు సీనియర్ నేత తుమ్మల స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై

# ప్రశ్నిస్తే దాడి చేస్తారా

**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

చిమ్మపుడి గ్రామంలో అనేక రకాల ప్రజా సమస్యలపై, విద్యార్థుల, యువకుల సమస్యపై పోరాడుతున్న డి.వై.యఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పై సమస్యపై ప్రశ్నిస్తున్నాడని, పోరాడుతుంన్నాడని జిర్శించు కోలేక అహంకారంతో ఒంటరిగా ఉన్నది చూసి మండల వైస్ యమ్.పి.పి గుత్తా.రవి చెప్పుతో దాడి చేయడం సిగ్గు చేటని, యస్.ఐ కేసును తప్పుద్రోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాడని, కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోకపోతే రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తాం అన్ని డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దీన్ హెచ్చరించారు. స్థానిక రఘునాదపాలెం మండలం చింతల రమేష్ స్వగ్రామం చిమ్మపుడి గ్రామంలో ఆయన ఇంటి వద్దకు డి.వై.యఫ్. ఐ జిల్లా నాయకత్వం వచ్చి పరామర్శించి,ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో, జిల్లాలో చింతలరమేష్, గ్రామంలో జిల్లాలో విద్యార్థులు, యువకుల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ పోరాడుతున్నాడని,దానిని జీర్ణించుకోలేక ఇలా భౌతిక



దాడులకు పాల్పడటం పిరికిపందా చర్య అన్ని,సమస్యలపై ప్రశ్నిస్తే చెప్పుతో ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉన్న వైస్ యమ్. పి.పి ఇలా ప్రశ్నించే వారిని అహంకారంతో భూతులు తిడుతూ చెప్పుతో దాడి చేయడాని ప్రజాస్వామ్య వాదులందరు తీవ్రంగా ఖండించాలని వారు తెలిపారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి మూడు రోజులు అవుతున్న సమగ్ర విచారణ చేయకుండా కేసును ప్రక్కదోవ పట్టించాలని యస్.ఐ ప్రయత్నం చేస్తున్నాడని,గాయపర్చిన గుత్త.రవి పై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోకపోతే రఘునాదపాలెం మండల పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తాం అన్ని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శులు శీలం వీరబాబు, కొంగర నవీన్ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి. శ్రీను, జిల్లా నాయకులు రావులపటి. నాగరాజు, వర్షిత్, జోనెబోయిన.వెంకటేష్, సందీప్, దనియకుల. సాయిరాం పాల్గొన్నారు.

చదవండి, చదివించండి కెరటం న్యూస్

## ముగిసిన ఐటీ సోదాలు

# భారీ జరిమానా?

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని బిలీఫ్ ఆస్పత్రుల్లో ఐటీ సోదాలు ముగిసింది. బుధవారం ఉదయం వచ్చిన ఐటీ శాఖ అధికారులు గురువారం సాయంత్రం వరకు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఐటీ అధికారులు వస్తున్నారని సమాచారంతో బిలీఫ్ ఆస్పత్రి యాజమాన్యం దొడ్డి దారిన పంపించిన కీలక పత్రాల వ్యవహారం ఐటీ అధికారులకు తెలిసింది. గురువారం ఉదయం ఆసుపత్రి వెనక భాగం నుంచి కీలక పత్రాలు ఎలా పంపించారని అక్కడ ఉన్న స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి యాజమాన్యం చూపించిన బిల్లులు, ఆసుపత్రి ఇన్స్యూరెన్స్ బిల్లులపై ఎలాంటి పొంతన లేకపోవడంతో అధికారులు వాటిపై దృష్టి సారించారు. బయటకు పంపించిన కీలక పత్రాలను తేవాలని ఆసుపత్రి యాజమాన్యంపై ఐటీ అధికారులు ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. బయటికి పంపించిన కీలక పత్రాలు దీనికి సంబంధించి అని వాటిపై అరా తీశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని అధికారులు నిర్ధారించినట్లు సమాచారం. సరైన బిల్లులు చూపించక పోవడంతో సదరు ఆస్పత్రిపై రూ. కోట్లల్లో జరిమానా విధించినట్లు తెలుస్తోంది. వాస్తవ విషయాలు ఐటీ అధికారులు వెల్లడిస్తే కానీ తెలియవు.

# కక్ష సాధింపులు సరికావు

### మున్నూరు కాపు సంఘం నాయకుల విమర్శ



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సీక్వెల్ లెక్యూవ్ హాల్లో మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత రెండు రోజులగా రాష్ట మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పై కక్షా సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మున్నూరు కాపు కులపెద్దలపై ఈడి, ఇన్కమ్ టాక్స్ దాడులతో అనగదొక్కాలని చూస్తున్నారని, ఇది ముమ్మాటికీ మా జాతి, మా కుల పెద్దల పై జరుగుతున్న దాడి. రాజకీయంగా రాజకీయాలు చేయాలి కాని ఇలా కులాలు పై దాడులు చేయటం సరికాదు. ఈ దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పెద్దలు కుట్రలతో మా మున్నూరు కాపులను అనగదొకలని చూస్తున్నారు. అలాంటి పార్టీలు రానున్న రోజుల్లో తగ్గిన మూల్యం చెల్లించక తప్పదు. రానున్న రోజుల్లో మున్నూరు కాపుల సత్తా ఏమిటో చూపిస్తాము. ఈ కార్యక్రమంలో పార సత్యనారాయణ, ఆర్ జె సి కృష్ణ, బచ్చు విజయకుమార్, శీలంశెట్టి వీరభద్రం, శరత్, ఆకుల గాంధీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# దాడులు సరికావు



**ఖమ్మం, కెరటం న్యూస్**

మున్నురుకాపు ముద్దు బిడ్డలు రాష్ట్ర మంత్రి గంగుల కమాలకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇళ్లు, కార్యాలయాలపై ఈడి, ఐటి దాడులను కాపు సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి శెట్టి రంగారావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దశాబ్దలుగా నిజాయితీగా వ్యాపారం చేసుకుంటున్న వారిపై కక్ష పూరితంగ వ్యవహరించడం సరి కాదన్నారు. వేల కోట్ల రూపాయలు బ్యాంకర్లకు కుచ్చుటోపి పెట్టిన దొంగలను వదిలి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటు ప్రజా జీవితం నెరపుతున్న బిసి ల పై అకారణ దాడులు దేనికి సంకేతమని వారు ప్రశ్నించారు. కమాలకర్, రవి చంద్ర లకు తెలంగాణ వ్యాపితంగా తమ కులబాందవులు అండగా ఉంటామన్నారు. ఇప్పటికైన పాలకులు తాము చేస్తున్నది సరైందో కాదో పునరాలోచన చేసుకోవాలని హితవు చెప్పారు. ఇప్పుడిపుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవున్న కాపుల పై కేంద్రం తన వైఖరి ని మార్చుకోవాలన్నారు.

## వద్దిరాజు, గంగుల కమలాకర్‌పై

# ఐటీ దాడులు సరికాదు

## మున్నూరు కాపు సంఘం నేతల డిమాండ్



**ఖమ్మం, కెరటం న్యూస్**

మున్నూరు కాపు ముద్దు బిడ్డలు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరాపరాల శాఖ మంత్రులు గంగుల కమలాకర్ ఇండ్ల లలో ఈడి ఐటీ దాడులులను కక్ష పూరితంగా తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఎదుగుదలను ఓర్వలేని దేశ ప్రధాని నరేంద్ర మోడీ భయబ్రాంతులకు గురి చేస్తూ బంధువుల ఇండ్లపై ఏకధాటిగా 10 చోట్ల ఇడీ,ఐటి అధికారులు దాడి చేయడం దురదృష్టకరమైన పరిణామం, కులానికి వారి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుంటూ బీసీల్లో అగ్రగామిగా ఎదుగుతున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర (ఎంపీ), బీసీ కార్పొరేషన్ మినిస్టర్ మంత్రి గంగుల కమలాకర్ పై ఇలాంటి సోదాలు జరగడం మున్నూరు కాపులకు తీరని నష్టం, ఈ సంఘటనను రాష్ట్రవ్యాప్తంగా కుల సోదరులందరూ ఖండించాలి, పద్దిరాజు రవిచంద్ర మరియు గంగుల కమలాకర్ మంత్రి అయిన తర్వాత మున్నూరు కాపులను ఏకం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు సంఘాలన్నింటిని ఒకతాటిపైకి తీసుకురావాలని కులాన్ని ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు, ఈ సందర్భంలో కులమంతా వారికీ వెన్నంటి ఉండి ఆ కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, ఈ దాడులను ఖండిస్తూ వారికి అండగా నిలవాలని మున్నూరుకాపులను కోరుకుం టున్నాము. రాబోయే రాజకీయ పరిస్థితుల్లో ఎన్నడూ లేదంతగా ప్రభావితం చేస్తామని. మున్నూరు కాపులు అందరూ ఏకదాటిగా బిజెపి పై తిరగబడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు నాయకులు జిల్లా కార్యదర్శి కలిశెట్టి విజయ్ కుమార్, మేకల బిక్షమయ్య, కనిశెట్టి నరసయ్య, పాల్వంచ రామారావు, ఆర్ జె సి కృష్ణ,జాబిశెట్టి శ్రీనివాసరావు, పోన్నం వెంకటేశ్వరరావు, తాళ్లూరు హను మంతరావు, మాదిరి మధు, పసపులేటి నాగేంద్ర శ్రీనివాస్, శ్రీపాలిశెట్టి వెంకట్రావు, నీలం వెంకటేశ్వరరావు, దేవిశెట్టి కృష్ణ, తోట గణేష్, కామిశెట్టి శ్రీను, గొట్టం శ్రీనివాసరావు, మాటేటి రవి, గుండ్లపల్లి శేషగిరిరావు, కనపర్తి శ్రీనివాసరావు, చింతకాని తిరుపత అంజయ్య, సాదం కొండలు, కేదాసు నరసయ్య తీవ్రంగా ఖండించారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు

# రాజ్యాంగ విరుద్ధం

## మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం విమర్శ



**తిరుమలాయ పాలెం, కెరటం న్యూస్**

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడం (ఈడబ్ల్యూఎస్) రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం విచారకరమని మాల మానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న అగ్రవర్ణ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు సమర్ధించడం ఎంతవరకు సమంజసమని అగ్రవర్ణ పేదలుగా చెప్పుకుంటూ రిజర్వేషన్లు ఉన్నత వర్గాలే అనుభవిస్తారని అగ్రకులాల్లోని పేదలకు ఆర్థికపరమైన స్కీములు పెట్టి అభివృద్ధి చేయాలి తప్ప విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధం రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదని ఆర్థిక అభివృద్ధి పథకం అంతకంటే కాదని ప్రజాస్వామ్యంలో ప్రతి కులానికి తమ తమ జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ అధికార పదవులలో వాటా ఇవ్వాలని రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఇది రాజ్యాంగ వరంగా చెల్ల బాటు కాదని (ఈడబ్ల్యూఎస్ )పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై గురువారం తిరుమలాయపాలెంలో మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యతిరేకం కాదని అగ్రవర్ణ పేదల రెక్కలు లేకుండా జనాభా గణాంకాలు లేకుండా 10 శాతం రిజర్వేషన్లు ఎలా సమర్థిస్తారని అనగారిన వర్గాలు ఆర్థిక అభివృద్ధిని ఆకాంక్షించి సామాజిక సమానత్వం సాధించడానికి రిజర్వేషన్లు ఉన్నాయని అయితే రిజర్వేషన్లు అర్థాన్ని మార్చే ప్రక్రియ సుప్రీంకోర్టు ద్వారా జరగడం మనువాద పార్టీల కుట్రలో భాగమేనని ఇలా జరగడం అత్యంత బాధాకర మన్నారు ఆర్థిక ప్రమాణాలపై రిజర్వేషన్ ప్రవేశపెట్టడం అనుమతించ దగినది కానీ ఎస్సీ ఎస్టీ ఆఫీసులలో వెనుకబడిన తరగతుల వారు ప్రయోజనాలు పొందుతున్నారని కారణంతో వారికి మినయింపు 103వ రాజ్యాంగ సవరణ చట్టంలోని సెక్షన్3 రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తుంది ఇది రాజ్యాంగ విరుద్ధం వెనుకబడిన తరగతుల వారు ప్రయోజనాలు పొందుతున్న వారిలో ఏదో ఒక విధంగా మెరుగైన స్థానంలో ఉన్నారని ఇప్పటికీ విశ్వసినియంగా నమ్మలేకపోతున్నామని జస్టిస్ బట్ తన మైనార్టీ తీర్పులో ఆర్టికల్ 16 (1) ఆర్టికల్ 16 (4) ఒకే సమానత్వం సూత్రపు కోణాలన్నీ సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసింది ఈడబ్ల్యూఎస్ కోట్ల నుంచి ఎస్సీ, ఎస్టీలను మినాయించడం వారి పట్ల వివక్ష చూపడమే ఆర్థిక పేదరికం ఆర్థిక వెనుకబాడుతనం ప్రతిపాదికన రిజర్వేషన్లు అనుమతించి నప్పటికీ ఎస్సీ ఎస్టీ ఓబీసీలను మినాయించడం రాజ్యాంగ విరుద్ధం2001 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలలో 38 '/శాతం' ఎస్టీలలో 48 శాతం దరిద్రపు దిగువన ఉన్నట్లు సిన్హో కమిషన్ నివేదిక పేర్కొంది రిజర్వేషన్లు కు 50 శాతం పరిమితిని కూడా103వ రాజ్యాంగ సవరణ ఉల్లంఘిస్తుంది 50 శాతం నిబంధనలకు ఇలా ఉల్లంఘను అనుమతిస్తే మరో మార్గంగా మారుతుంది కనుక ఆర్థిక ప్రమాణాలు ఆధారంగా రిజర్వేషన్లు. చెల్లవు ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీలను మినహాయిస్తూ చేసిన 103వ సవరణ రాజ్యాంగ విరుద్ధం ఈ తీర్పు వ్యతిరేకంగా దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సామాజిక వేత్తలు ప్రజా సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉద్యమిం చాలన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు..

## పార్టీ కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే భట్టి విక్రమార్క



**బోనకల్ నవంబర్ 10 (కెరటం న్యూస్)**

మండల పరిధిలో గోవిందపురం, ఎల్, గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నుండి కొమ్ము స్వామిదాసు, దొండపాటి ఏసు. ఎస్సీ వర్గానికి చెందినవారు. సిపిఎం పార్టీ నుండి, చింతలచెరువు బసవ నారాయణ ,సామ్ పొంగు రమేష్, దేగల ప్రభాకర్ ఎస్కే వల్లి, బీసీ వర్గానికి చెందినవారు, టిడిపికి చెందినవారు, ఏసుపోగు బాలస్వామి, ఎస్.కె నాగుల మీరా, దాసరి వెంకటేష్, దేగల రాంబాబు, బీసీ మైనార్టీ చెందినవారు, వీరందరూ గోవిందాపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు ఆధ్వర్యంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో, ఈ పది కుటుంబాలను సాదరంగా ఆహ్వానించారు, రాష్ట్రంలోని జరుగుతున్న, సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పట్ల ఆకర్షితులై భట్టి విక్రమార్క సమక్షంలో చేరడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మినేని బాబు యువజన నాయకులు రమేష్ ఉమ్మినేని, గోవిందపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జట్టెం పుల్లయ్య, దారెల్లి చలామత్, ఏ సుపోగు చిన్ని, మంద తిరుమలి, ఇరుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జోడయాత్రలో రాహుల్ గాంధీతో కలిసి

## పాదయాత్ర చేసిన అద్దంకి రవి



**మధిర కెరటం న్యూస్**

భారత దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో పాదయాత్రలో భాగంగా సిఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నారాయణఖేడ్ నుండి నాందేడ్ మార్గంలో రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించగా ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీతో కలిసి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రాత్రి కల్లూరు మండలంలోని కల్లూరు పట్టణం, కప్పలబంధం గ్రామాల్లో జరిగిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. స్వాములందరితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పెనుబల్లి మండలంలోని గణేష్ పాడు,కొత్తకారాయిగూడెం గ్రామాల్లో జరిగిన పడిపూజలోనూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.





# క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌కు భారీ స్పందన

## బాగం రంగయ్య మెమోరియల్ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**బాగం రంగయ్య మెమోరియల్ పాలీక్లినిక్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. కేవలం క్యాన్సర్‌కు సంబంధించి అమెరికాకు చెందిన పలువురు క్యాన్సర్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో జరిగిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష క్యాంపులో వివిధ ప్రాంతాలకు చెందిన 450మంది మహిళలు పాల్గొనటం విశేషం. వారికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, సంబంధిత పరీక్షలు నిర్వహించగా 45మందికి క్యాన్సర్ పాజిటివ్ వచ్చిందని బాగం రంగయ్య మెమోరియల్ పాలీ క్లినిక్ బాధ్యులు, ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాగం కిషన్‌రావు మీడియాకు వెల్లడించారు.**

గురువారం సాయంత్రం జరిగిన క్యాన్సర్ వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో డా.కిషన్‌రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి గారైన బాగం రంగయ్య పేరుతో పాలీ క్లినిక్‌ను ఏర్పాటుచేసి ప్రతీ ఆరు నెలలకు ఒక సారి జిల్లాలోని మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. రోగ నిర్ధారణ జరిగిన వారికి ఖమ్మంలోని మమత హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాన్ని అమెరికా దేశానికి చెందిన పింక్–సీ యూఎస్‌ఏ, ఖమ్మం మమత జనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగిందన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఓసారి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. కోవిడ్‌కు ముందే తొలుత 2019లో నూ ఇలాంటి మెడికల్ క్యాంప్‌ను నిర్వహించామన్నారు. ఆనాడు




- **నాలుగు రోజుల్లో 450మంది మహిళలకు పరీక్షలు**
- **45మందికి క్యాన్సర్ పాజిటివ్**
- **బాగం రంగయ్య మెమోరియల్ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్**
- **పింక్-సీ, మమత జనరల్ హాస్పిటల్ సంయుక్తంగా క్యాంప్**
- **అమెరికా నుండి విచ్చేసిన పలువురు క్యాన్సర్ వైద్య నిపుణులు**
- **క్యాంప్ సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు..**
- **ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.బాగం కిషన్‌రావు**

కూడా ఈ ప్రాంతంలోని మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారని అన్నారు. 2019లో 40మందికి క్యాన్సర్ పాజిటివ్ వచ్చిందన్నారు. వారందరికీ మమత హాస్పిటల్‌లో గర్భసంచి ఆపరేషన్లు చేసి ప్రాణాలను కాపాడామని అన్నారు. అనంతరం 2021లో లాక్‌డౌన్, కోవిడ్ సమస్య కారణంగా క్యాంప్ నిర్వహించలేదన్నారు. తాజాగా 2022లో ప్రస్తుతం నాలుగు రోజులుగా ఉచిత స్క్రీనింగ్ క్యాంపును విజయ వంతంగా నిర్వహించామన్నారు.

ఈ వైద్య శిబిరంలో అమెరికా దేశానికి చెందిన వైద్య నిపుణులు డా మెలిస్సా మెస్సెల్, డా. బార్బరా బన్సన్, డా కారోల్ హౌబాచ్, డా లోయి సాయూర్, డా సమత కడియాల తో పాటు మన దేశానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ విజయ, డాక్టర్ నైమిషా, పింక్–సీ ప్రతినిధులు జాక్, ఎలిజబెత్, డాక్టర్ విజయ దుర్గ తదితరుల పర్యవేక్షణలో నిర్వహించటం జరిగిందని అన్నారు. క్యాంపును విజయవంతం చేసిన అందరికీ డా.కిషన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

**ఇది పవిత్ర యజ్ఞం .. డా.సమత కడియాల**

మల్లేపల్లి గ్రామంలో బాగం రంగయ్య మెమోరియల్ పాలీక్లినిక్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు అమెరికానుండి వైద్యులతో కలిసి వచ్చిన డా.సమత కడియాల మాట్లాడారు. అమెరికా నుండి క్యాన్సర్ వైద్యులను రప్పించి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను క్యాన్సర్ బారినుండి తప్పించేందుకు గాను బాగం రంగయ్య పాలీ క్లినిక్ నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతం కావడం గర్వంగా ఉందన్నారు. తమ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా మహిళలు క్యాన్సర్‌తో చనిపోకూడదన్న మంచి ఆశయంతో డా.కిషన్‌రావు, ఆయన సోదరులు బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు, వారి కుటుంబం చేస్తున్న ఈ పవిత్ర యజ్ఞం చాలా విలువైందన్నారు. గర్భాశయ క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తూ మహిళల పాలిట శాపంలా వెంటాడుతోందన్నారు. 2020లో ఈ వ్యాధితో మరణించిన వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ వ్యాధి నుండి



మహిళలను రక్షించేందుకు గాను ఈ గ్రామంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ నిజానికి మహిళలకు ఒక వరంలాంటి దన్నారు. ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించడం ప్రతీ ఒక్కరూ అభినందించ దగిన విషయ మన్నారు. పింక్‌సీ ఆధ్వర్యంలో వైద్యులు ఈ మెడికల్ క్యాంపులో తమ వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. రాబోవు కాలంలో మరింత మంది ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**మహాసముద్రాలు దాటి మల్లెపల్లికి చేరిన వైద్య నిపుణులు..**

కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో బాగం రంగయ్య మెమోరియల్ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో పింక్‌సీ-యూఎస్‌ఏ అనే ఎన్‌జీఓకు చెందిన క్యాన్సర్ వైద్య నిపుణురాలు, గైనకాలజిస్టు డా. మెలిస్సా మెస్సెల్, డా.సమత నేతృత్వంలో పలువురు వైద్యులు హాజరయ్యారు. ఇప్పటికే గ్వాటిమాలా, ఆఫ్రికా దేశాలు, బొలీవియా, సెంట్రల్ అమెరికా, ఉగాండా, తదితర దేశాల్లో లాభాపేక్ష లేకుండా తమ వైద్య సేవలు అందిస్తున్న పింక్-సీ ఎన్‌జీఓ సంస్థకు చెందిన వారు అమెరికానుండి ప్రతీ ఆరు నెలలకు ఓసారిరావడం, ఇక్కడి మహిళలకు వైద్య పరిక్షలు నిర్వహించడంతో కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోంది.






నిత్యం వంద మందికి పైగా రావడంతో పాటు వారికి ఉన్న రుగ్మతలను వైద్యుల దృష్టికి తీసుకొస్తున్నారు.

**విలువైన సేవలకు సత్కారం...**

కూసుమంచి మండలంలోని మల్లెపల్లి గ్రామంలో సోమవారం నుండి నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం గురువారం ముగిసింది. కాగా ఈ వైద్య శిబిరంలో తమ విలువైన వైద్య సేవలు అందించిన పింక్-సీ అమెరికా వైద్య బృందానికి ఐఎంఏ జిల్లా అధ్యక్షులు, వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ బాగం కిషన్‌రావు, ఆయన సోదరులు బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు వైద్య బృందాన్ని శాలువా, మొమెంటోలతో సత్కరించారు. ఖమ్మంలోని మమత హాస్పిటల్ వైద్య విద్యార్థినులు(పీజీ) డా.మనీషా, డా.మౌనిక, డా.అంజలి, డా.దేవిశ్రీ, హౌజ్ సర్జన్లు డా.శ్రీవిద్య, డా.హరిప్రియ, తదితరులకు సర్టిఫికెట్లు, అందజేశారు. డా.కిషన్‌రావు, ఆయన సోదరులు హనుమంతరావు, హేమంతరావు మాట్లాడుతూ తమ తండ్రి పేరుతో నిర్వహిస్తున్న వైద్యశాలకు వచ్చి విలువైన సమయాన్ని కేటాయించి నందుకు వైద్యుల సేవలను కొనియాడారు. ఈ శిబిరంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలతో పాటు వివిధ ప్రాంతాల మహిళలు పాల్గొని వైద్యపరీక్షలు చేయించు

కోవడం జరిగిందని అన్నారు. ప్రాధమికంగా రోగ లక్షణాలు ఉన్న మహిళలకు ఉచితంగా మందులు ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా శ్రీనివాస్, ఏఎంఎం పద్మ, అనిత, ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, కుమారి,



